# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 1, జనవరి, 2015

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొనిపలువురు ప్రముఖులు గురువారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రులు డా.టి.రాజయ్య, మహమూద్ అలీ, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, టిఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్‌శర్మ, డిజిపి అనురాగ్ శర్మ, సిఎంఓ ముఖ్య కార్యదర్శి నర్సింగ్ రావు, పలువురు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కూడా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు ముఖ్యమంత్రి రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ నరసింహన్‌ను కలుసుకున్నారు. ఇద్దరు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం